మహిళా సాధికారత ప్రతులను ఆవిష్కరిస్తున్న అధికారులు

మహిళా సాధికారత సామాజిక బాధ్యత

నర్మెట, సెప్టెంబర్ 10 : మహిళా సాధికారత సామాజిక బాధ్యతని, ఇందుకు అన్ని వర్గాలు సహకారం అందించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శరత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ట్విట్టర్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ శారద, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ రేణుక, యాంటి డ్రగ్స్ కోఆర్డినేటర్ సుమన్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వేముల సదానందం, యాకాంతం, మంజరి, పవిత్ర, హేమలత, ఉమారాణి, సుమన్ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రమేశ్

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 10 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జనగామకు చెందిన బుర్ర రమేశ్‌ను ఎన్నుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక పాఠశాలల బలోపేతంతో పాటు ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం తన వంతు కృషి చేస్తానని రమేశ్ పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులకు మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంపీఈవో)గా లేదా మండల నోడల్ ఆఫీసర్ (ఎంఎన్‌వో)గా పదోన్నతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న జిల్లా జడ్జి రవీంద్రశర్మ

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 10 : జనగామ జిల్లా కోర్టు ఆవరణలో ఈ నెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీ రవీంద్రశర్మ అన్నారు. మంగళవారం కోర్టు హాల్‌లో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్‌తో కలిసి లోక్ అదాలత్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కక్షిదారులకు రాజీయే రాజమార్గం అని సూచించారు. కోర్టు, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పెండింగ్ కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీలోక్ అదాలత్ ద్వారా ప్రతిరోజు పెండింగ్ కేసుల సెటిల్మెంట్స్ జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసిషన్ జిల్లా ప్రెసిడెంట్ చంద్రరుషి పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

మాట్లాడుతున్న గానుగుపహాడ్ గ్రామస్తులు

జనగామ రూరల్, సెప్టెంబర్ 10 : మండలంలోని వడ్లకొండ–గానుగుపహాడ్ క్రాస్ రోడ్డు వద్ద చేపట్టిన వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని గానుగుపహాడ్ వాసులు డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం ఆందోళన నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ జనగామ–హుస్నాబాద్ రూట్‌లో వడ్లకొండ సమీపంలో బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు తాత్కాలిక రోడ్డు కోట్టుకుపోయిందన్నారు. పెద్ద వాహనాలు వెళ్తుండడంతో రహదారి ధ్వంసమవుతున్నదని గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో చిన్న పిల్లలు బయటకు రాలేని పరిస్థితి నెలకొందన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

నర్మెటలో ఐలమ్మ చిత్రపటం వద్ద నాయకుల నివాళి

బచ్చన్నపేటలో నివాళులర్పిస్తున్న వెంకటేశ్

రఘునాథపల్లిలో వీరనారికి నివాళులు

కడవెండిలో నివాళులర్పిస్తున్న నాయకులు


చీటకోడూరులో నివాళుర్పిస్తున్న సభ్యులు

ఐలమ్మ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకం

- **సాయుధ పోరాట యోధురాలి ఆశయాలతో ముందుకెళ్లాలి**
- **వర్ధంతి సభల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు**

జనగామలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

జనగామ చౌరస్తా/నర్మెట/బచ్చన్నపేట/రఘునాథపల్లి/దేవరుప్పుల/జనగామ రూరల్/స్టేషన్‌ఘన్‌పూర్/కొడకండ్ల, సెప్టెంబర్ 10 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా ఘన నివాళులర్పించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో ఐలమ్మ చిత్రపటానికి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూస్వాములు, నిజాం నవాబులు, రజాకార్ల పెత్తనానికి వ్యతిరేకంగా భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన ధీర వనిత ఐలమ్మ మన జిల్లా వాసి కావడం గర్వకారణమని అన్నారు. ఆమె జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రవీందర్, రజక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

వీరనారి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని జనగామ పట్టణంలో రజక సంఘం, బీఆర్ఎస్, సీపీఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో వేర్వేరుగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాల్నె వెంకటమల్లయ్య, లింగం, కల్యాణి, ధర్మభిక్షం, సురేశ్, సుగుణ, వరలక్ష్మి, మల్లేశ్, యాదమ్మ, అనిత, లక్ష్మి, ఆలేటి సిద్ధిరాములు, వేముల మల్లేశ్, జాయ మల్లేశ్, ఉల్లెంగుల నర్సింహ, కృష్ణ, కొలిపాక నర్సింహులు, దేవర సత్యం, నోముల రాజు, వెంకట్‌రెడ్డి, మల్లేశం, సిద్ధులు, శ్రీను పాల్గొన్నారు. నర్మెట మండల కేంద్రంతోపాటు మచ్చుపహాడ్, హన్మంతాపూర్, వెల్దండలో వివిధ సంఘాల నాయకులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం మండల అధ్యక్షుడు ప్రజ్ఞాపురం అంజయ్య, నాయకులు ప్రజ్ఞాపురం నర్సింహులు, శ్రీధర్, చంద్రమౌళి, కనకయ్య, యాదగిరి, చంద్రయ్య, శ్రీనివాస్, సంపత్, అంజనేయులు, రాజేశ్, మల్లేశం, రమేశ్, ప్రవీ ణ్, నాగయ్య, రాములు, కర్ణాకర్, సిద్దులు పాల్గొన్నారు. బచ్చన్నపేటలోని సీపీఎం కార్యాలయంతో పాటు కొడవటూరులో రజక సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్, మినలాపురం ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, ఆశోక్, లక్ష్మి, విజయ , ఉమారాణి, రాములు, జయమ్మ, సునీత, రాజవ్వ పాల్గొన్నారు. కొడవటూరులో మినలాపురం జలంధర్, ఆశోక్, ఎల్లయ్య, శ్రీనివాస్, భాస్కర్, శివకుమార్, భాస్కర్, రాజు, రఘు, శ్రీధర్, రాజు, అజయ్, కార్తిక్, శశికుమార్ పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సాయుధ పోరాట వీరనారి ఐలమ్మకు రజక సంఘం జిల్లా ఆధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పొదల నాగరాజు నివాళులర్పించారు. ఖిలాషాపురంలో మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ మాట్లాడుతూ ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేవరుప్పుల మండలం కడవెండిలో రజకవృత్తిదారుల సంఘం నేతృత్వంలో ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. నాయకులు పైండ్ల సుధాకర్, అంజయ్య, సోమయ్య, యాకమ్మ, వెంకటరమణ, రామనర్సయ్య మాట్లాడుతూ పెత్తందార్లకు వ్యతిరేకంగా నిప్పుకణికలా పోరాడిన ఐలమ్మ మహిళా లోకానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, సులుగురు మహేశ్, బాసిపాక కుమార్, మహ్మద్ రఫీ, మైనాల బక్కాజీ, దొంటిక మహేశ్, కొడగాని సోమనర్సయ్య, చెన్నూరు సత్యనారాయణ, రంపేసు, శ్రీను, మైనాల భాస్కర్, మేడవేని నర్సయ్య, నర్సింహాచారి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, రామచంద్రు పాల్గొన్నారు. జనగామ మండలం చీటాకోడురులో చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి నర్సింహులు, లక్ష్మయ్య, శ్రీనివాస్, భాస్కర్, భిక్షపతి, కొమురయ్య, సింగరి ప్రశాంత్, ఉమాపతి, శివశంకర్, సిద్ధులు, బాలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న ఐలమ్మ చిత్ర పటానికి నివాళులర్పించారు. మరోవైపు ఐలమ్మ విగ్రహానికి రజకులు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. తాటికొండలో రజక వృత్తిదారుల సం ఘం జిల్లా సలహా కమిటీ సభ్యుడు అక్కెనపల్లి అంజయ్య నేతృత్వంలో నిర్వహించిన సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. సమావేశంలో అక్కనపల్లి వెంకటయ్య, అక్కనపల్లి సత్తయ్య, ఉప సర్పంచ్ మారపాక రాములు, ఎడమ కట్టమల్లు, చాడ ఏలియా, బొల్లం నాగరాజు, బేతి రాంచంద్రారెడ్డి, సిద్దుల సుదర్శన్ పాల్గొన్నారు. కొడకండ్లలోని అమరవీరుల స్తూపం వద్ద ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు దూదిగాని ఐలమ్మ, కొండ్రాతి ఉపేందర్, దేశగాని హరగోపాల్ పాల్గొన్నారు.

తాటికొండలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కొడకండ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

ట్యాంక్‌బండ్‌పై ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేస్తాం : కడియం

లింగాలఘనపురం : వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల కేంద్రంలోని చాకలి ఐల్లమ్మ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. దీకొండ రాజు నేతృత్వంలో జరిగిన సమావేశంలో కడియం మాట్లాడుతూ రజకులను దేశంలోని 18 రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ జాబితాల్లో చేర్చాగా తెలుగు రాష్ట్రాల్లో మాత్రం బీసీలుగా గుర్తించారన్నారు. ఎస్సీ జాబితాలో చేర్చేలా సీఎం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, నాయకులు ఏదునూరి వీరన్న, మల్లారెడ్డి, సాదం విజయ్‌మనోహర్, కెమిడి భిక్షపతి, శివకుమార్, సదానందం, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

పాలకుర్తి రూరల్, సెప్టెంబర్ 10: కల్యాణ లక్ష్మి పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో 81 మంది లబ్ధిదారులకు ఆమె చెక్కులను పంపిణీ చేశారు. ఆనంతరం రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, ఆర్ఐ రాకేశ్, బ్లాక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, ధరావత్ సురేశ్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బైర్ భార్గవ్, చక్రాల రఘు, జలగం కుమార్, చిలువేరు కృష్ణమూర్తి, అడ్డూరి రవీందర్ రావు, అందె యాకయ్య, హరినాయక్, పులి గణేశ్, పెనుగొండ రమేశ్ పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 10 : దివంగత భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. మండలంలోని రఘునాథపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలని కోరారు. పోటీ ప్రపంచంలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో నేడు తల్లిదండ్రులు తమ పిల్లల చదువు కోసం ఎంతో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను వారి ప్రధాన ఎజెండాలో పెట్టకపోవడం దురదృష్టకరమని అన్నారు. గ్రామస్థాయిలో చదువుకుంటున్న పిల్లలు కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడేలా ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని శ్రీహరి కోరారు. వెంకటాపూర్ క్రాస్ నుంచి రఘునాథపల్లి, కోనాయచలం, కూనూరు, జఫర్‌గఢ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి త్వరలోనే మంజూరు వస్తుందని తెలిపారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీదేవి, విగ్రహదాత కీసర జయలక్ష్మి, గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎల్లయ్య, కృష్ణమూర్తి, వెంకటయ్య, పెద్దిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఎంపికైన విద్యారులతో ఉపాధ్యాయులు

రఘునాథపల్లి, సెప్టెంబర్ 10: మండలంలోని అశ్వరావుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హనుమకొండలోని జేఎన్‌జే స్టేడియంలో ఈనెల 10న నిర్వహించిన అండర్–14 విభాగంలో విద్యార్థులు ప్యారాల కావ్యశ్రీ, ముప్పిడి భవాని, కొలిపాక అన్వేశ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారని తెలిపారు. వీరు సికింద్రాబాద్‌లో ఈ నెల 14,15,తేదీ ల్లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాజేందర్, ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, యాకయ్య, పవన్‌కుమార్, సీతారాం, అనిత, రేవతి, భద్రయ్య, మనోజ్ పాల్గొన్నారు.

పేదల కోసమే ఉచిత వైద్య శిబిరాలు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 10 : పేద ప్రజలకు ఉచితంగా మెరుగైన వైద్యసేవలు అందించడమే ఆర్‌వీఎం వైద్యశాల ధ్యేయమని మాజీ ఎంపీటీసీ మసూద్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆలింపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. మసూద్ మాట్లాడుతూ ఆర్థికంగా లేని వారికి ఇదెంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించారు. అపరేషన్లు అవసరమైన వారిని గుర్తించి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం అభినందనీయమని అన్నా. ఈ కార్యక్రమంలో జ్యోతి భాస్కర్, నజీర్, పెద్దపాటి కరుణాకర్‌రెడ్డి, నిర్వాహకులు గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

తొలి ఎంపీ పెండ్యాల రాఘవరావుకు నివాళి

చిన్నపెండ్యాలలో నివాళులర్పిస్తున్న నాయకులు

చిల్పూరు, సెప్టెంబర్ 10 : ఉమ్మడి వరంగల్ జిల్లా తొలి ఎంపీ పెండ్యాల రాఘవరావు 37వ వర్ధంతి సందర్భంగా మండలంలోని చిన్నపెండ్యాలలో మంగళవారం ఘన నివాళులర్పించారు. రాఘవరావు విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సమ్మయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నపెండ్యాలకు చెందిన రాఘవరావు 1952లో మూడు నియోజకవర్గాల్లో ఒకేసారి పోటీ చేసి విజయం సాధించారని గుర్తు చేశారు. రాఘవరావు విగ్రహాన్ని వరంగల్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి జనగామ యాదగిరి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గజ్జెల దామోదర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి జగన్నాథం, నాయకులు బొందయ్య, గుంపుల రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, నాయకులు తాళ్లపల్లి భిక్షపతి, రాజ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, కిరణ్, నాగభూషన్, బుచ్చికొమురయ్య, హరిబాబు, రాజు పాల్గొన్నారు.

వరద బాధితుల సహాయార్థం విరాళం

చిల్పూరు, సెప్టెంబర్10 : వరద బాధితుల సహాయార్థం మండలంలోని చిన్నపెండ్యాల బీసీ కాలనీకి చెందిన భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం విరాళం అందించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా ఈసారి అన్నదానం చేయకుండా వరద బాధితుల కోసం రూ.11,116 ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా అందజేశామని బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీర్తి శ్రీధర్, వేమునూరి శ్రీనివాస్, తాళ్లపల్లి శ్యామ్, సతీశ్, సంతోష్, హరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన పల్లగుట్ట రైతులు

చిల్పూరు,సెప్టెంబర్10 : మండలంలోని పల్లగుట్టకు చెందిన రైతులు మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిశారు. ఊర చెరువు పరిధిలోని పంట పొలాలకు వెళ్లేదారి ఇటీవల కురిసిన వర్షాలతో రహదారి తెగిపోయి రైతులు వెళ్లలేని స్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చిల్పూరు ఆలయ మాజీ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో రైతులు ఎమ్మెల్యే శ్రీహరిని క్యాంపు కార్యాలయంలో కలసి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన శ్రీహరి అధికారులతో మాట్లాడి త్వరలోనే సమస్యను పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అధికారులు వచ్చి రహదారిని పరిశీలించి వెళ్లారని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పోతం వెంకటేశ్వర్లు, రవీందర్, రామరాజు, సారయ్య, కోటి, సతీవ్, తిరుపతి పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి

జనగామ చౌరస్తా, సెప్టెంబర్ 10 : జిల్లా కేంద్రంలోని నాగులకుంటలో ఈ నెల 3వ తేదీన అపస్మారక స్థితిలో పడి ఉన్న వృద్ధుడిని (60) గమనించిన స్థానికులు జిల్లా ప్రభుత్వ ప్రదాన ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు జనగామ అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ నగరం శివాజీ నగర్‌కు చెందిన భాస్కర్‌గా వృద్ధుడిని గుర్తించినట్లు సీఐ పేర్కొన్నారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రి మార్చురీలో భద్రపర్చినట్లు ఆయన వెల్లడించారు.

మా భూములు మాకే ఉండేలా అధికారులు చూడాలి

చినమడూరు దళితుల డిమాండ్

భూఆక్రమణదారులపై వివరిస్తున్న దళితులు

దేవరుప్పుల, సెప్టెంబర్ 10: గతంలో ప్రభుత్వాలు కేటాయించిన భూమిని తమకే చెందేలా అధికారులు చూడాలని మండలంలోని చినమడూరుకు చెందిన దళితులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. గ్రామంలోని అసైన్డ్ భూమి సర్వే నంబర్లు 524, 525, 526, 527లో 38 ఎకరాల భూమిని గత ప్రభుత్వాలు 62 మంది దళితులకు పట్టాలిచ్చాయని గుర్తు చేశారు. నాటి నుంచి తాము సాగు చేసుకుంటున్న భూమిని కొందరు లాక్కోవాలని చూస్తున్నారని బాషిపాక యాదలక్ష్మి, మందుల సోమలక్ష్మి, మేడ గౌరమ్మ, బాషిపాక సోమనర్సయ్య, కూరాకుల సోమయ్యతో పాటు పలువురు ఆరోపించారు. కబ్జాదారులు కొందరు అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని వివరించారు. ప్రభుత్వం మాకిచ్చిన భూములు తమకే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంద్ర అంజమ్మ, కూరాకుల పద్మ గందమ్మ, లక్ష్మి, భుజంగం, చిర్ర ఎల్లమ్మ, కోట బుచ్చమ్మ, కూరాకుల సుగుణమ్మ, పడమటింటి లక్ష్మి, ఎరుకల సోమయ్య, బాషిపాక ఎల్లయ్య పాల్గొన్నారు.

పట్టాదారులు ఆందోళన

చెందొద్దు : హుస్సేన్, తహసీల్దార్

పట్టాదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారికి కేటాయించిన భూమి వారికే ఉంటుంది. అక్కడ సబ్‌స్టేషన్ నిర్మాణానికి 22 ఎకరాల భూమి కావాలని కొందరు సంప్రదిస్తే అవన్నీ పట్టా భూములేనని, ఖాళీ స్థలం లేదని వారికి స్పష్టం చేశాం. దళితుల భూములను ఎవరూ వివాదాస్పదం చేయొద్దు .

మృతుడి కుటుంబానికి స్నేహితుల చేయూత

బచ్చన్నపేట, సెప్టెంబర్ 10 : మండలంలోని ఇటికాలపల్లికి చెందిన కామల్ల బీరప్ప అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న 1984–85 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీరప్పకు వైద్యం కోసం స్నేహితులు రూ. 50 వేలు అందించి చికిత్స చేయించినా నయంకాలేదన్నారు. దీంతో కుటుంబానికి తీరని శోకం మిగిలిందని వివరించారు. బీరప్ప కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, రాము లు, యాదయ్య, మురళి, రాజ మౌళి పాల్గొన్నారు.

నర్మెటలో మాట్లాడుతున్న ఏసీపీ పార్థసారథి

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు : ఏసీపీ

నర్మెట, సెప్టెంబర్ 10: గుట్కా, మట్కా, గంజాయి వంటి మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ ఏసీపీ పార్థసారథి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 20 ద్విచక్రవాహనాలు, బెల్ట్ షాపులు, పాన్‌షాపులపై దాడులు నిర్వహించి మద్యం, గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ పార్థసారథి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సూచించారు. గ్రామాల్లో గంజాయిని విక్రయిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసినా ఓటీపీ, వాట్సప్ లింక్‌లు వస్తే ఓపెన్ చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ సాయి రమణ, నర్మెట, బచ్చన్నపేట, రఘునాథపల్లి, తరిగొప్పుల, జనగామ ఎస్సైలు నైనాల నగేశ్, సతీశ్, శ్వేత, నరేశ్, భరత్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడిలేని విద్యను అందించాలి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 10: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మానసిక ఒత్తిడి లేని విద్యను అందించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. మండలంలోని మల్లంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. కథల పుస్తకాలు, సీక్వెన్స్ కార్డులతో పిల్లలను మాట్లాడించారు. పౌష్టికాహారంపై తల్లులు, గర్భిణులకు అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో సీఏ షరీఫా, అంగన్‌వాడీ టీచర్ అరుణ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో

బచ్చన్నపేట : అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు వినియోగించుకోవాలని డీడబ్ల్యూవో జయంతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అ